కథ

శివల పద్మ

# అసుర సంహారం

కాలేజీ నుంచి వస్తూనే బ్యాగ్ సోఫాలో ఓ మూల పడేసి అక్కడే తానూ ఒరిగింది లయ. ఆమె ముఖం ఎర్రగా కంద గడ్డలా ఉంది.

''ఇడియట్స్..చంపేయాలి ఒకొక్కరిని..'' పళ్ళు కొరుకుతూ అంది. ఆవేశం తొంగిచూస్తోంది గొంతులో.

టేప్ చేసిన ఇంటర్వ్యూ వింటూ రాసుకుంటున్న భారతి ఓ మారు కూతురి వైపు చూసి తిరిగి తన పని తను చేసుకోసాగింది.

''ఏమైంది?'' అని అడిగింది కొద్ది క్షణాలు ఊర్కొని.

''ఏముంది? ఎప్పుడూ ఉండేదేగా.. ప్రేమిస్తున్నాం అంటారు. ప్రేమించకపోతే?... అంటూ బెదిరింపులకి దిగుతారు. అసలు వీళ్ళ దృష్టిలో ఆడపిల్లలంటే ఏమిటో నాకర్థం కాదు''

భారతి ఏం మాట్లాడలేదు.

''ఈమధ్య ఇదో కొత్త జబ్బు పట్టుకుంది. మీడియా పుణ్యమా అని దీనికి ప్రచారం పెరుగుతున్న కొద్దీ ఇంకా రెచ్చిపోతున్నారు. ప్రేమించమని బెదిరించడం ఏమిటి బుర్ర, బుద్ధి లేని వెధవలు కాకపోతే...''

''బుర్ర, బుద్ధి ఉన్న ఆడపిల్లలు దాన్నెలా తిప్పికొట్టాలో నేర్చుకోవాలి. మీరెందుకు నిస్సహాయంగా ఉండాలి? మిమ్మల్ని మీరు రక్షించుకోలేకపోతే ఇంకెందుకు ఇంజనీరింగ్ చదువులు, ఇంటర్నెట్ నాలెడ్జ్‌లూ''

''నువ్వనేదేమిటి?''

''జరుగుతున్న సంఘటనలు కొత్తవి కావుగా..ఎప్పుడైనా ఎవరికైనా జరగవచ్చుగా..మరి దాన్ని ఎదుర్కొనేందుకు మీ ప్రిపరేషన్ ఏమిటి? వ్యక్తులుగా మీరెవర్ని ప్రేమించాలో అది మీ ఇష్టం. దాన్ని మరో మగవాడు శాసించడం ఏమిటి? దానికి మీరు బలి అవ్వడం ఏమిటి? ఆలోచించండి..ఎమ్‌సెట్ కోచింగులూ..ఐటీ అవకాశాలు కాసేపు పక్కన పెట్టి ముందు ఆత్మరక్షణ నేర్చుకోండి. ఇలాంటి ఉన్మాదుల ఆటలు కట్టించండి. ఎవరో వచ్చి చట్టాలు చేసి మిమ్మల్ని కాపాడతారని ఎందుకు ఎదురు చూడాలి? అదీ చేతకాక మౌనంగా ఎందుకు బలి కావాలి?''

ఆలోచనలో పడింది లయ.

''సరే... దీన్లో నీ సపోర్ట్ ఎంత ఉంటుంది?'' అడిగింది తల్లిని.

''ఉండదు. ముందు మీరే ప్రయత్నించాలి. అవసరం పడిన సమయానికి వస్తాను. అప్పుడు కూడా తల్లిగా కాదు ఆడదానిగా. ఎందుకంటే అన్యాయం జరిగితే కళ్ళొత్తుకుంటూ ఇంటికి వచ్చే ఆడపిల్లలా పెంచలేదు నిన్ను నేను. కమాన్... ప్రొటెక్ట్ యువర్ సెల్ఫ్.. ప్లాన్ ఫర్ ఇట్..''

''అంటే నువ్వు నాతో రావా?''

''రాను'' రాసుకుంటూనే చెప్పింది. లయ కొర కొర చూసింది.

''నీలాంటి జర్నలిస్ట్‌కి కూతురిగా పుట్టడం నా బుద్ధి తక్కువ''


నవ్వు దాచుకుంది భారతి.

''కావచ్చు, బెస్టాఫ్‌లక్''

★ ★ ★

''హలో... లయేనా? ఏమిటి ఎంతకీ ఐ లవ్ యూ చెప్పవు? నా సహనం చచ్చిపోతోంది. ఎన్నాళ్ళు ఎదురుచూడను? బుద్ధిగా దారికి వచ్చావా.. బతికిపోతావు. లేదా చూస్తున్నావుగా కేసులు... అందులో నువ్వూ ఒకదానివి అవుతావు. తొందరగా ఓ నిర్ణయానికి రారాదూ?''

రక్తం సలసల మరిగిపోయింది లయకి.



ఆడపిల్ల అనగానే ఇంత అలుసా? నీ ఇష్టం ఎవడికక్కావాలి? చచ్చినట్లు ప్రేమించాల్సిందే..అదే దాష్టీకమా? ఎక్కడ్నుంచి వస్తోంది వీళ్ళకింత ధైర్యం? అసలు ప్రతి లోఫర్ వెధవా ప్రేమించమని బలవంతం చేయడం ఏమిటి?

''ఓ.కె. సాయంకాలం 5.30కి పంజగుట్ట సెంటర్లో హోమ్ టౌన్ ఎంట్రన్స్ దగ్గర నేను వెయిట్ చేస్తాను. మనం ఒకసారి మాట్లాడుకుందాం'' పంటిబిగువున ఆవేశాన్ని అదిమిపెడుతూ చెప్పింది లయ.

''వెరీగుడ్..నేను 5.25కే వస్తానక్కడికి'' ఫోన్ కట్ చేసాడు. ఒక్కసారి తల వెనక్కి వాల్చి కళ్ళు మూసుకుని చక చకా ప్లాన్ చేసుకుంది. తరువాత మొబైల్ తీసి మిత్రబృందానికి ఫోన్లు చేసి వారికి చెప్పాల్సింది చెప్పింది.

అలాగే తల్లికి కూడా చెప్పింది. కొండంత ధైర్యం ఇచ్చింది తల్లి. 5.30 అవగానే లయ ముందు మోటర్ బైక్ వచ్చి ఆగింది.

గాగుల్స్ తీసి విలాసంగా నవ్వాడు. చిర్రెత్తుకొచ్చింది లయకి.

''ఎక్కడికెళ్దాం?'' కనుబొమలెగరేస్తూ అడిగాడు.

''ముందు సిగ్నల్ దగ్గరికి వెళ్దాం... అక్కడ మా ఫ్రెండ్‌కి బుక్స్ ఇచ్చేసి వస్తాను''

బైక్ అక్కడే పార్క్ చేసి ఆమెతో నడిచాడు.

సిగ్నల్ దగ్గరకి రాగానే ఆగింది లయ.

అక్కడే ఉన్న రాధిక తన భుజాల మీద ఉన్న చున్నీ తీసి నడుముకి కట్టుకుని వెనుక నుంచి గట్టిగా తన్నింది అతడిని.

ఆదమరిచి ఉండడం వలన తూలి అమాంతం ముందుకు పడ్డాడు.

లేవబోతున్న అతడి అరచేతుల మీద తన హైహీల్స్‌తో గట్టిగా అదిమి ముందుకి వంగింది లయ.

''ఏరా..నన్ను ప్రేమిస్తున్నావు నువ్వు..నేను ప్రేమించకపోతే చంపుతావు కదూ నన్ను?'' గుడ్లురిమి చూస్తూ అడిగింది.

జరుగుతున్న దాన్ని నివ్వెరపోయి చూస్తున్నారు చుట్టూ ఉన్న జనం.

అతడి ముఖం నల్లబడింది. కంగారుగా చుట్టూ చూసాడు.

''మాట్లాడవేం? నోరు పడిపోయిందా?'' జుట్టు పిడికిట్లో పట్టుకుని ఊపింది.

ఆమె మిత్రబృందమంతా చుట్టూ చేరారు.

''ప్రేమ కావలసి వచ్చిందిరా నీ ముఖానికి? ఆడపిల్లలంటే నీ ఇషారాతో ఆడేవాళ్ళనుకున్నావురా రాస్కెల్!'' అని చాచిపెట్టి ఒక్క లెంపకాయ కొట్టింది రమణి.

చూస్తూ ఉండగానే జనం అక్కడ గుమికూడారు.

''ప్రేమించాలా నిన్ను? ఇదిగో సామూహికంగా ప్రేమించడానికే ఇక్కడికి తెచ్చాం. పబ్లిక్ ఎదురుగా నిన్ను మేమంతా మనసారా ప్రేమిస్తాం'' అంటూ చెప్పులు కర్రలతో ఇష్టం వచ్చినట్లు ఆడపిల్లలంతా దెబ్బల వర్షం కురిపించారు. అతడికి కదిలేందుకు కూడా అవకాశం ఇవ్వడం లేదు.

అందరి ముఖాల్లోనూ ఉద్రేకం.. ఆవేశం..తమని అడుగడుగునా బలి తీసుకుంటున్న ఈ ధోరణిపై పట్టరాని ఆగ్రహం..

శాశ్వతంగా పోగొట్టుకున్న తమ స్నేహితురాళ్ళని గుర్తు చేసుకున్న వారు కొందరు- బ్రతికి ఉండి నరకం అనుభవిస్తున్న మిత్రురాళ్ళను గుర్తు చేసుకున్న వారు కొందరు.

వారు గుర్తుకొస్తున్న కొద్దీ..వారు పడిన నరకయాతన, మరణ యాతన గుర్తుకొస్తున్న కొద్దీ వారి రక్తం మరిగిపోతోంది. అప్పటికే నాలుగు పక్కలా ట్రాఫిక్ ఆగిపోయింది.

లయ స్నేహితురాళ్ళు అతడిని ఈడ్చుకుంటూ తీసుకువచ్చి సెంటర్లో పడేశారు.

ఆ దారిన పోతున్న ప్రెస్ వాళ్ళు ఆగి చకచకా కెమెరాలు ఆన్ చేసారు. ఫ్లై ఓవర్ పైనుంచి కొందరు ఆసక్తిగా చూస్తున్నారు.

''చెప్పరా..చెప్పు..నువ్వు నన్నెంత ప్రేమిస్తున్నావో చెప్పు..నేను ప్రేమించకపోతే ఏం చేస్తావో ఇక్కడున్న అందరికీ చెప్పు..ఒంటరి ఆడపిల్ల మీద ఆసిడ్ బాటిళ్ళతో దాడి చేయడం కాదురా మగతనం అంటే...''

''మీకు మా ఇష్టాఇష్టాలతో పని లేదు కదూ! మీరు మమ్మల్ని కావాలనుకుంటే మేము భయపడి అయినా సరే ఒప్పుకోవాలి...మాకో ఆలోచన..కోరిక ఉండకూడదు. అలా అని మీరు మమ్మల్ని శాసిస్తారు. ఎవడిచ్చార్రా మీకా అధికారం?'' భద్రకాళిలా అరిచింది సుస్మిత-అతడి కాలర్ పట్టి ఊపుతూ.

ఒకరిద్దరు ప్రెస్ వాళ్ళు మైకులు పట్టుకుని వారి దగ్గరకు వచ్చారు. ''మిస్! అసలేం జరిగింది? వివరంగా చెప్తారా?'' అంటూ.

విసురుగా అతడిని పక్కకి నెట్టేసింది శిరీష. చేతిలో మైక్ లాక్కొంది.

''ఏం తెలుసుకుంటారు మీరు? ఆ..? ఏం రాస్తారు? ఫలనా అమ్మాయి ప్రేమించలేదని ఏసిడ్ పోసాడు. ఇంకో అమ్మాయి ప్రేమించలేదని మరో అబ్బాయి నరికేసాడు. ఇవేగా మీ దిక్కుమాలిన రాతలు? ఏం చెప్పదలుచుకున్నారు? నరకండి. చంపండి..మీకు హక్కుంది అని అబ్బాయిలకు చెప్పదలుచుకున్నారా? కాదనకుండా ప్రేమించేయండి. లేదా మీకే ప్రమాదం...అని అమ్మాయిలకి చెప్పదల్చుకున్నారా? సిగ్గులేదూ? దానికి బదులు ఇంతవరకూ ఇలాంటి నేరాలు చేసినవారికి ఏ శిక్షలు పడ్డాయో జనానికి వివరంగా చెప్పవచ్చుగా? శిక్ష పడేలా చేయవచ్చుగా? అందుకు పనికిరారు. మీ రాతలతో మీ వార్తలతో ఇలాంటి పిచ్చి వెధవలకి ధైర్యాన్ని, ఆడపిల్లల్లో భయాన్ని కలిగిస్తున్నారే తప్ప ఏం చేస్తున్నారు మీరు?''

ఆమె మైకులో అంటున్న ఆ మాటలు అక్కడున్న అందరికీ

## ఐ డోంట్ కేర్

**తన గురించి పుకార్లు ఏమొచ్చినా అస్సలు పట్టించుకోనంటుంది త్రిష. ఈ స్పీడు యుగంలో ఒకరి గురించి వచ్చే విషయాల్ని పట్టించుకుని దాన్ని గురించి డిస్కస్ చేసే వాళ్లు ఎక్కడున్నారు చెప్పండి? అని సెలవిచ్చే త్రిష- ఎవరో తమ నోటి దురద తీర్చుకోడానికి ఏవో పుట్టిస్తుంటారు. వాటిలో నిజం లేనంత వరకూ వాటిని పట్టించుకోవాల్సిన పనిలేదు. అందుకే రూమర్లని ఐ డోంట్ కేర్ అంటుంది త్రిష.**



స్పష్టంగా వినబడుతున్నాయి. విలేకరి ముఖం నల్లగా మాడిపోయింది.

నెమ్మదిగా మైకు తీసుకోబోయాడు. ఆమె ఇవ్వలేదు.

ఆమె చేతిలోనుంచి మైకు తీస్కుంది నీలిమ.

''చట్టం కాదురా రాస్కెల్! మిమ్మల్ని మేమే శిక్షిస్తాం. పోరంబోకు వెధవా! ప్రేమించకపోతే చంపుతావా? ఏం ప్రేమరా ఇది? చిన్నప్పుడు నీ తల్లి కూడా 'పాలు తాగకపోతే యాసిడ్ పోస్తాను.. అన్నం తినకపోతే నరికేస్తాను' అంటే నువ్వేం అయ్యేవాడివిరా? ఒకడిని చూసి ఒకడికి- వాడిని చూసి మరొకడికి తెగులు వస్తోందిరా మీకు.. లోఫర్ వెధవా! ఇవ్వాళ్టి ఈ పరాభవం తర్వాత మీరు నిజంగా ప్రేమించడానికి కూడా హడిలిపోవాలి''

''కమాన్ గర్ల్స్! ఈ ప్రెస్ కెమెరాల సాక్షిగా భవిష్యత్తులో ఇలాంటి నేరం చేయబోయే వారందరికీ ఏం శిక్ష పడుతుందో చూపండి.. కమ్మాన్..'' గొంతు చించుకుని అరిచింది. ఆమె ముఖం అగ్నిగోళంలా ఉంది.

అంతే...

పులిపిల్లలా ఆ ఆడపిల్లలంతా అతడి మీదకి దూకారు. షర్టు పాంటు చించి లాగేసారు.

చెప్పులతో రక్తాలొచ్చేలా కొట్టారు.

అక్కడ ట్రాఫిక్ ఆగినందుకు హారన్లు లేవు. గందరగోళం లేదు. తమ పనులను ఆపేస్కుని వాహనాల్లోంచి దిగి మరీ అంతా అక్కడికి చేరుకున్నారు.

చుట్టుపక్కల ఉన్న కాలేజీల నుంచి హాస్టళ్ళ నుంచి అమ్మాయిలు ప్రవాహంలా వచ్చేసారు.


మైకు వారి చేతులు మారుతూ వారిలోని ఆక్రోశాన్ని వెళ్ళగక్కుతోంది.

''చంపేయాలి.. వాడిని చంపేయాలి''

''మమ్మల్ని మేము కాపాడుకోగలం.. కాపాడుకోగలం''

''ఆడపిల్ల అంటే ఆటబొమ్మలా కన్పిస్తోందా?''

''ఎక్కడో ఎప్పుడో వేసే శిక్షలు మాకు వద్దు. మేం ఇక్కడే శిక్షిస్తాం'' పోలీసులు తెప్పరిల్లి ట్రాఫిక్ క్లియర్ చేసే



ప్రయత్నంలో పడ్డారు.

ఆటోలోనుంచి దిగిన ఒక మధ్యతరగతి మహిళా మైకు అందుకుని, ''ఈ పిల్లలు చేస్తున్న పనిని నేను సమర్థిస్తున్నాను. ఇరవై ఏళ్ళు పెంచిన నా కూతురిని ఇలాంటి ఉన్మాది వలనే పోగొట్టుకున్నాను. వాళ్ళు చంపకపోతే వాడిని నేనే చంపుతాను''

భూమ్యాకాశాలు దద్దరిల్లేలా విన్పించిన ఆ గొంతుకి అక్కడ కాసేపు ఆందోళన తగ్గి నిశ్శబ్దం ఆవరించుకుంది!

ఆడపిల్లలందరూ అగ్నిశిఖల్లా నించున్నారు. పోలీస్ కంట్రోల్ రూమ్‌కి ఇన్‌ఫర్మేషన్ వెళ్ళి పోలీసు జీపులు శరవేగంతో వచ్చాయి అక్కడికి.

అందులోంచి దిగిన ఓ పోలీసు శిరీష దగ్గరికి వచ్చాడు. అతడేదో చెప్పబోతుంటే ఆపింది శిరీష.

''ఇతడిని ఏం చేయాలో మాకు తెలుసు ఇన్‌స్పెక్టర్! విద్యావంతులుగా చట్టాల్ని ఇంకా మా చేతుల్లోకి తీసుకోలేకపోతున్నాము. కానీ మళ్ళీ ఇలాంటి కేసులు రిపీట్ అయ్యాయంటే

మాత్రం ఇలాంటి వాళ్ళని మేమే నడిరోడ్డున నరుకుతాం.

ఆ రోజు

మాకు ఏ



## గుడ్‌గాళ్ హంసిక

యువతార హంసిక బాలీవుడ్‌లో ఎలాగూ తనకి అవకాశాలు రావడం కష్టం అనుకుని తీర్మానించుకుందేమో టాలీవుడ్‌లో అయినా తనదైన క్రేజ్ సంపాదించుకోవాలని చూస్తున్నట్టుగా వుంది. అందుకోసం- షూటింగ్‌లకి ఠంచనుగా టైమంటే టైమ్ అన్నట్టు రావడం, వినయంగా వుండడం, ఆరోగ్యం బాగాలేకపోయినా కూడా షూటింగ్‌లో పాల్గొవడం చేస్తోందిట. జూనియర్ ఎన్టీఆర్‌తో 'కంత్రీ' సినిమాలో ప్రస్తుతం నటిస్తున్న హంసిక ఈ తీరుకి యూనిట్ వాళ్లు తెగ ముచ్చటపడుతున్నారట. మరి ఈ సినిమా గనక హిట్ అయి క్రేజ్ పెరిగాక కూడా ఈ మంచితనం ఇలాగే వుంటుందో లేదో చూద్దాం!

చట్టంతో పని ఉండదు'' అంటూ దగ్గరికి రాబోతున్న ఇన్‌స్పెక్టర్‌ని చేత్తో ఆపింది.


అంతమంది కొట్టిన దెబ్బలతో సగం అచేతనమైన అతడి దగ్గరికి వెళ్ళి జుట్టుపట్టి ముఖం పైకెత్తి క్రోధంగా చూసింది లయ.

''అర్థమైందా.. ఆడపిల్ల తిరగబడితే ఏమౌతుందో? ఎవడితో చెప్పుకుం టావో పోయి చెప్పుకో''

నలుగురు ఆడపిల్లలు శవాన్ని ఎత్తి నట్టు అతడి కాళ్ళూ చేతులూ పట్టి పైకెత్తారు.

శిరీష మైకు అందుకుంది.

''హలో.. ప్రేమిస్తావా.. చంపేయనా అని తయారవుతున్న ఉన్మాదుల్లో వీడొకడు. అందరూ జాగ్రత్తగా చూడండి. కడుపుమండి మేము ఈ విధంగా శిక్షించాం. ఈ దారిలో ఎవ్వరు నడిచినా వాళ్ళకీ ఇదే గతి పడు తుంది''




బట్టలు చిరిగి, రక్తం ఓడుతూ పిచ్చివాడిలా ఉన్న అతడిని అలాగే మోసుకుంటూ పంజగుట్ట పోలీస్ స్టేషన్ వరండా వరకూ వెళ్ళి బల మంతా ఉపయోగించి వరండాలో పడేలా ఒక్క విసురు విసిరారు.

''అబ్బా..'' అంటూ అరిచాడతడు ఎముకలు విరిగినట్లనిపించగా. లయ తన వెనుక ఉన్న ఆడపిల్లల వైపు తిరిగింది.



''చూసారుగా.. ఇలాంటి రాస్కె ల్స్‌ని చూసి ఎప్పుడూ ఎవ్వరూ భయప డవద్దు. మొదటిసారే తిరగబడండి. మీడియానో, పోలీసులో మనకి సహాయం వస్తారని ఎదురుచూడవద్దు. తిరగబడండి. భయం వదలి ఎదురు తిరగండి. సామాన్య జనం అంతా మన వెనక ఉన్నారు.. అయితే ఇలాంటి పరిస్థి తులలో మనం ఎలర్ట్‌గా ఉండాలి. జాగ్ర త్తగా ఉండాలి. ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళ వద్దు. అవాంఛనీయ సంఘటన ఏదైనా జరిగే అవకాశం ఉంటే ముందే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. నేరస్థుడి ఫోటో ముందుగానే పోలీస్‌స్టేషన్లో ఇవ్వాలి. సెల్‌ఫోన్‌తో ఫోటో తీసుకో వడం పెద్ద కష్టమైన పని కాదు. ఇంత జరిగిన తరువాత కూడా నేరస్థుడికి శిక్ష పడకపోతే అతడు ఏ రాజకీయనాయ కుడి ద్వారానో మరెవరి ద్వారానో రక్షిం పబడితే అతడి ఫోటో, చేసిన నేరం, రక్షి స్తున్న వారి వివరాలుతో పోస్టర్లు ముద్రించి అన్ని సెంటర్లలోనూ అతికిం చాలి''

''ఎదురు తిరగండి. ధైర్యం చేయండి. అదొక్కటే ఇటువంటి అమానుషాలను అరికట్టగలదు..''

రాధిక ముందుకి వచ్చింది.

''నువ్వు పోలీస్‌స్టేషన్ నుంచి బయ టకు వచ్చాక రేపు లయకేదైనా అపకారం జరి గిందో.. ఒకరూ ఇద్దరూ కాదు. ఇరవైమంది ఉన్నాం మేము. నీ ప్రాణాలు నిలువునా తీసి అదిగో ఆ ఫ్లైఓవర్‌కే తలక్రిందులుగా వేలాడేస్తాం. జాగ్రత్త... థాంక్స్ ఇన్స్పెక్టర్! ఇక మీ చట్టం ఏం చెప్తే అదే చేయండి''

★ ★ ★

''సాయంత్రం మేమంతా కలిసి వాడిని చితగ్గొట్టాం'' సంతోషంగా చెప్పింది లయ తల్లితో.

''ఇప్పుడు నేను రాస్తున్నది ఆ న్యూస్ ఆర్టికలే''

''వాట్? ఆ సమయంలో నువ్వ క్కడే ఉన్నావా?'' ఆశ్చర్యంగా అడి గింది.

''అవును.. నువ్వు నీ పని చేస్తుంటే నేను నా పని చేస్కుంటున్నాను. జరి గింది మొత్తం వీడియో తీసారు. నువ్వు కోరుకున్నది అదేగా? ఈ తిరుగుబాటు అందరికీ తెలి యాలి. అందరిలోనూ ఆ ధైర్యం రావాలి''

''ఒకమ్మాయి ముఖం మీద ఒక ఉన్మాది యాసిడ్ పోసిన సీన్ ఎన్నిసార్లు చూపించినా ప్రయో జనం లేదు. అది మరొకడికి ప్రేరణ అవుతుంది. అంతే.. ఈ ధోరణి ఆపాలి అంటే చూపితే శిక్ష అయినా చూపాలి- లేదా తిరు గుబాటైనా చూపాలి. అదే నేను చేసాను''

లేచి కూతురి దగ్గరికొచ్చి ఆమె నుదుటిమీద ముద్దు పెట్టు కుంది భారతి.

''నిన్ను చూసి గర్వపడుతు న్నానురా తల్లీ! నువ్వే కాదు ప్రతి ఆడపిల్లా ఇలా తయారవ్వాలి. అసుర సంహారం చేయాలి''

## నటిగానే వుంటా

పార్శీ భామ ఫర్జానా బాలీవుడ్‌లో క్రమంగా బిజీగా అవుతోంది. అయితే తను స్వతహాగా డాన్సర్‌ట. కొన్ని బాలీవుడ్ సినిమాలకు కొరియో గ్రఫీ కూడా చేసిన ఫర్జానా ఇక్కడ తెలుగులో మాత్రం నటిగా కొనసాగుతోంది. మరి డాన్స్ డైరెక్షన్ చేయొచ్చుగా అంటే- అలాంటిదేం లేదట. హిందీ వరకు తను కొరియోగ్రాఫర్‌గా వుంటానంటోంది. దక్షిణాదిన నటిగానే పేరు తెచ్చుకోవాలని వుందని సెలవిస్తోంది ఫర్జానా.